www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305
స్కాన్ చేయండి
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 100 | శుక్రవారం, 28 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 100 | FRIDAY, AUGUST 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





## పర్యాటక కేంద్రంగా మీరాలం చెరువు



• పురోగతిలో ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పనులు • అనుబంధంగా దీవుల్లో కన్వెన్షన్ సెంటర్లు, విడిది కేంద్రాలు
• లేజర్ షో, వాటర్ స్పోర్ట్స్, జూపార్క్‌ను కలుపుతూ స్కైవాక్ • పనులను ఆకస్మికంగా పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
• పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సవిక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా మిగతా 2లో..



### యశోదాలో గవర్నర్‌కు సీఎం పరామర్శ

అనారోగ్యంతో హై టెక్ సిటీ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలసి వెళ్లిన సీఎం గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. ఈ మేరకు గవర్నర్ ఆరోగ్యంపై వైద్యులను ఆరా తీసారు.

## అందరినీ క్షేమంగా తేవడమే మన ప్రాధాన్యం

• కేంద్రం, ఎంబసీలతో టచ్‌లో ఉండండి • ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, (వార్త వేదిక సూర్య):

నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్‌వాసుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. మానస సరోవర్ యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలని గురువారం అధికారులను ఆదేశించారు. ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో, భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. రహదారి, విమాన మార్గాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తాజా వివరాలను ఎప్పటికప్పుడు తనకు

**41 మంది చిక్కుకున్నారు..**

మానస సరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకుపోయిన ఏపీ యాత్రికుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రానికి చెందిన 41మంది నేపాల్ వరదల్లో చిక్కుకున్నట్లు ఇప్పటివరకు గుర్తించామని.. వీరిలో 34 మంది సురక్షితంగా ఉన్నారని, మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరించాల్సి ఉండడంతో ప్రస్తుతం కొందరు అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు. కర్నూలు-ఆదోని ప్రాంతానికి చెందిన నలుగురు టిబెట్‌లో సురక్షితంగా ఉన్నారని, వారితో మాట్లాడామని చెప్పారు. తిరుపతి ప్రాంతానికి చెందిన 28మంది యాత్రికులు కాట్మాండూలో సురక్షితంగా ఉన్నారని, వారిని కూడా ఆర్టీజీఎస్ నుంచి సంప్రదించామని తెలిపారు. చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఏడుగురు గల్లంతయ్యారని.. వారి ఫోన్లు అందుబాటులో లేవని చెప్పారు. సమాచారాన్ని బాధితుల కుటుంబాలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని చెప్పారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం సమాచారం సేకరిస్తున్నామని.. కేంద్రంతో పాటు కాట్మాండూ, చైనా ఎంబసీలతో సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు.

## యథావిధిగా లోక్‌సభ స్థానాలు

• మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి • ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి • డీలిమిటేషన్‌పై అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలి • ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ



న్యూఢిల్లీ : లోక్‌సభ నియోజకవర్గాలను యథావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, విరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన మిగతా 2లో.

## నేపాల్‌లో 392కు చేరిన మృతుల సంఖ్య

• 1500 మంది గల్లంతు
• 52హెలికాప్టర్లతో సహాయక చర్యలు
• 466 మందిని కాపాడిన బలగాలు
• ఆస్పత్రులు, మార్చురీల్లో తమవారి కోసం వెతుక్కుంటున్న బాధితులు
• 300 మందికిపైగా భారతీయుల గల్లంతు • చాలా మంది మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారే..
• చిక్కుకున్న వందలాది మంది
• టిబెట్‌లో మరో 200 మంది
• హైదరాబాద్ మహిళ మిస్సింగ్!
• 23 మంది తెలంగాణవాసుల ఆచూకీ గల్లంతు: మంత్రి పొంగులేటి
• ఏపీకి చెందిన ఏడుగురు కూడా..
• ఎక్కడ చూసినా బురద.. కొండరాళ్లు

2



## అవినీతి 'బొజ్జ'

• ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబికి చిక్కన భూపాలపల్లి గనులశాఖ ఏడీ జయరాజ్
• హైదరాబాద్ సహా 8 చోట్ల ఏసీబీ తనిఖీలు
• రూ.25కోట్ల విలువైన అక్రమార్జన గుర్తింపు

హైదరాబాద్, ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య):



గనులశాఖలో అవినీతి తిమింగలం బయటపడింది. ఇసుక అక్రమ రవాణా దారులతో కుమ్మక్కై గనులశాఖ జయశంకర్-భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) బొజ్జ జయరాజ్ రూ.25 కోట్లకుపైగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ తనిఖీల్లో తేలింది. ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ.. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లోని జయరాజ్ ఇల్లు, భూపాలపల్లి కలెక్టరేట్ సహా 8 ప్రాంతాల్లో గురువారం ఏకకాలంలో సోదాలు జరిపింది. ఇసుక అక్రమ రవాణాదారుల నుంచి తన కారు డ్రైవర్ యాదయ్య మామూళ్లు వసూలు చేయించాడు. ఆ మామూళ్లు పలు దఫాల్లో యాదయ్య బ్యాంకు ఖాతా నుంచి జయరాజ్ కూతురు ఖాతాకు రూ.24.80 లక్షలు బదిలీ అయ్యాయని గుర్తించినట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా తెలిపారు. మిగతా 2లో..

## తుమ్మిడిహెట్టిపై కదలిక

### సెప్టెంబర్ 1న తెలంగాణ, మహారాష్ట్ర అధికారుల సమావేశం

• కేంద్ర జల సంఘం ఛైర్మన్ అధ్యక్షతన ఢిల్లీలోని సిడబ్ల్యూసీ భవన్‌లో భేటీ • ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖకు స్పందించి సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం • బ్యారేజీ ఎత్తు 152 మీటర్లు ఉండేలా అంగీకారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు • సాంకేతిక, అంతర్రాష్ట్ర, ముంపు సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశం • తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలతో సంప్రదింపులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ప్రాణహిత నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తుమ్మిడిహెట్టి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై వచ్చే నెల ఒకటో తేదీన దిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదల, మహారాష్ట్ర జల వనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మే 26వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు లేఖ రాసి, రెండు రాష్ట్రాల మధ్య సమావేశం ఏర్పాటు చేసి పరస్పర మిగతా 2లో..





## మరో ఘోరం

### పల్నాడులో ఆటోను ఢీకొట్టిన బస్సు.. ఏడుగురు మృత్యువాత

• పుట్టిన రోజు వేడుకలకు ఆటోలో వెళ్లి వస్తున్న ఒకే గ్రామానికి చెందిన 15 మంది
• చిలకలూరిపేటలో ఢీకొట్టిన ప్రైవేటు బస్సు
• మృతుల్లో ఆరుగురు మహిళలు..
• నలుగురు చిన్నారులు సహా 8 మందికి గాయాలు
• బాధితులంతా ఒకే గ్రామానికి చెందిన బంధువులు

6లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY | సంపుటి:2 | సంచిక: 100 | శుక్రవారం 28 ఆగస్టు, 2026

## యథావిధిగా లోక్‌సభ స్థానాలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాం గ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్ని స్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పిం చే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టా రు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

## ఈవీ పథకం కింద ఆటో డ్రైవర్లకు సాయం

**రూ.200 కోట్లు కేటాయిస్తూ జీవో జారీచేసిన తెలంగాణ**

హైదరాబాద్, ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య):

ఆటో డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్'2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ పథకం అమలుకు సిఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది. పెట్రోల్, డీజిల్ కోసం రోజూ అయ్యే ఖర్చుతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ వ్యయం తగ్గే అవకాశం ఉండటంతో ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది. రూ.200 కోట్ల నిధులతో 18,766 ఆటోలను ఇవిలుగా మార్చే పక్రియను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## రెండోదశ భూసమీకరణ రైతులకు రుణమాఫీ

**మంగళగిరికి కూడా అమరావతి నుంచే నీరు**

**సిఆర్‌డిఏ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ**

అమరావతి, (వార్త వేదిక సూర్య):

మంగళగిరికి రాజధాని అమరావతి నుంచి తాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 65వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న వివిధ పరిపాలన అనుమతులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఆ వివరాలను మంత్రి నారాయణ వివరించారు. 06.01.2026 ముందు వరకూ లోన్లు తీసుకున్న రెండో దశ భూసవికరణ రైతులకు కూడా రుణ మాఫీ వర్తింప చేసేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని మంత్రి నారాయణ వివరించారు. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్‌కు ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి చెప్పారు. మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు. ఎల్పీఎస్ రోడ్లను సీసీకి బదులు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 29 గ్రామాల లే ఔట్ రోడ్లు బీటీగా మార్చేందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన వివరించారు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా అంగీకారం తెలిపామని అన్నారు.

# పర్యాటక కేంద్రంగా మీరాలం చెరువు

(మొదటి పేజీ తరువాయి)



పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా, డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సవిపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సవిపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

# తుమ్మిడిహెట్టిపై కదలిక

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి కూడా ఈ అంశాన్ని సీఎం తీసుకెళ్లారు. ఆ లేఖను ప్రధానమంత్రి కార్యాలయం జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపించింది. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు కూడా ఆగష్టు ఐదో తేదీన లేఖ రాసిన ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. తుమ్మిడిహెట్టి ఆనకట్టపై రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు కేంద్ర జలశక్తి శాఖ ఆదేశించింది. అందుకు అనుగుణంగా సెప్టెంబర్ ఒకటో తేదీన దిల్లీ సేవా భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి మహారాష్ట్రతో గతంలో ఒప్పందం కుదిరింది. అయితే 152 మీటర్ల ఎత్తు ఉండేలా అంగీకారం సాధించేందుకు రాష్ట్రం ప్రయత్నిస్తోంది. 148 మీటర్ల వద్ద అవసరమైన నీటిని గ్రావిటీ ద్వారా తీసుకోవడం సాధ్యం కాదని, భారీ పంపులు వినియోగిస్తే విద్యుత్ వ్యయం పెరుగుతుందని కేంద్రానికి వివరించింది. తక్కువ విద్యుత్ వ్యయంతో, దీర్ఘకాలికంగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా ప్రాజెక్టును నిర్మించాలని భావిస్తున్నట్లు పేర్కొంది. సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనాల ప్రకారం నీటి లభ్యత పెరగడంతో పాటు అదనంగా అయ్యే ముంపు కూడా పరిమితంగానే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. వచ్చే నెల ఒకటో తేదీన జరగనున్న సమావేశంలో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర, ముంపు సంబంధిత అంశాలపై చర్చ జరగనుంది





# నేపాల్‌లో 392కు చేరిన మృతులు

న్యూఢిల్లీ: నేపాల్ జల విలయంతో వందలాది మంది భారతీయులు చిక్కుకుపోయారు. వరదల్లో 300 మందికిపైగా గల్లంతయ్యారు. వరదల కారణంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో.. ఎక్కడెక్కడ ఎంత మంది చిక్కుకున్నారు, వరదల్లో గల్లంతైనవారు ఎంత మంది అన్న వివరాలపై పూర్తి స్పష్టత రావడం లేదు. గురువారం సాయంత్రం వరకు అందిన గణాంకాల మేరకు 300 మందికిపైగా భారతీయులు గల్లంతయ్యారని, ఇంకా వందలాది మంది చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అందులో భారత్ నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లిన పర్యాటకులతోపాటు, అక్కడి త్రిశూలి జలవిద్యుత్ కేంద్రం పనిచేస్తున్న 73 మంది భారతీయ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. ఇటు నేపాల్‌లో, అటు టిబెట్‌లో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు నేపాల్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో 200 మందికిపైగా భారతీయులు చిక్కుకుపోయారని.. వారు తిరిగి రావాల్సిన మార్గం వరదల్లో దెబ్బతినడంతో వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం నేపాల్‌కు అన్నిరకాల సహాయం అందిస్తున్నామని, ఇప్పటికే రెండు విమానాల్లో సహాయక సామగ్రిని పంపామని వెల్లడించారు. నేపాల్ జల విలయం నేపథ్యంలో.. ఎంత మంది ఆ దేశ పర్యటనకు వెళ్లారు, ఎక్కడెక్కడ ఉన్నారు, వరదల సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఎంత మంది ఉన్నారనే వివరాలపై రాష్ట్రాలు వివరాలు సేకరిస్తున్నాయి. అందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అందిన వివరాలను ప్రకటిస్తున్నాయి. తమిళనాడు నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారిలో 20 మంది సురక్షితంగా ఉన్నారని, మరో బృందంలోని 37 మంది, చెన్నై నుంచి ఇంకో బృందంలో వెళ్లిన 49 మంది ఆచూకీ తెలియడం లేదని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ఇక మహారాష్ట్ర నుంచి 57 మందితో కూడిన ఒక బృందం, మరో 25 మంది వరకు విడివిడిగా మానస సరోవర్ యాత్రకు వెళ్లారని, వారి ఆచూకీ ఇంకా లభించలేదని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తమ రాష్ట్రానికి చెందిన 53 మంది నేపాల్‌లో చిక్కుకుపోయారని కేరళ ప్రకటించింది. ఇక పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది బృందం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మరో 61 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ తెలిపింది.

### ఈషా ఫౌండేషన్‌లో విషాద ఛాయలు

ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు నేపాల్ వరదల్లో గల్లంతైన నేపథ్యంలో సంస్థలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సద్గురు అనుచరులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. సాధారణంగా నవ్వుతూ కనిపించే సద్గురు జగ్గీ వాసుదేవ్ కూడా దుఃఖాన్ని అణుచుకోలేక పోయారు. కైలాశ్ యాత్ర అనంతరం ఈశా ఫౌండేషన్ యాత్రికులు టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్టు తెలుస్తోంది. టిబెట్‌లో జరిగిందని చెబుతూ సద్గురు కన్నీటిపర్యంతమయ్యారు. గురువారం అక్కడికి వెళదామనుకున్నా కుదరలేదని చెప్పారు. గల్లంతైన వారి గురించి ఇప్పటివరకూ తమకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. పరిస్థితి చాలా దారుణంగా కనిపిస్తోందని భావోద్వేగానికి లోనయ్యారు. గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌లో ఈశా యాత్రికుల బృందం ఉన్న సమయంలో ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు. తాము ఇమిగ్రేషన్ సెంటర్‌కు వచ్చినట్టు ఈశా గ్రూప్ లీడర్ ప్రవీణ్ నుంచి తనకు ఉదయం 9.05 గంటలకు మెసేజీ వచ్చిందని సద్గురు చెప్పారు. ఆ తరువాత 9.14కు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని అన్నారు. గ్రూప్ లీడర్ ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్ రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని చెబుతూ కన్నీటిపర్యంత మయ్యారు. కొన్ని క్షణాలకు తేరుకున్న ఆయన మళ్లీ మాట్లాడుతూ ప్రవీణ్ వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నెంబర్ ఆ రోజంతా యాక్టివ్‌గా లేదని చెప్పారు. 'ఆయన దాటి వచ్చి ఉంటే నేపాల్ ఫోన్ యాక్టివ్ అయ్యి ఉండేది. కానీ అలా జరగలేదు. అంటే, గ్రూప్ మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉంటుంది' అని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాను మరికొంత మందితో కలిసి అక్కడికి వెళ్లేందుకు భారత్, చైనాల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టిబెట్‌లో మంచుచరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో పోటెత్తిన వరద దిగువ ఉన్న నేపాల్‌లో జలప్రయళం సృష్టించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో 170 మంది మరణించగా, 1500 మంది గల్లంతయ్యారు. ఈ ఘటనలో గల్లంతైన భారతీయుల్లో 100 మంది ఆచూకీ తెలిసినట్టు సమాచారం.

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన

- జీవో నంబర్ 97ను రద్దు చేయాలి
- తెలంగాణలో విద్యా విధ్వంసంపై రాహుల్ గాంధీ నోరు విప్పాలి
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు
- రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో
- దీక్షా శిబిరానికి వెళుతుండగా హౌస్ అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య):



రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. సమస్యలపై గళమెత్తే ప్రతిపక్షాలు, విద్యార్థులపై పోలీసు నిర్బంధాలను ప్రయోగిస్తోందని విమర్శించారు. రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలు దేరుతున్న రాంచందర్‌రావును ఓయూ పోలీసులు తార్నాకలోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. దాంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్.. రాంచందర్‌రావు నివాసానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ తనను గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ పిరికితనానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. ప్రభుత్వం జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని, ఈసెట్‌ను రద్దు చేసే కుట్ర జరుగుతోందన్నారు. శక్తి స్కీమ్ పేరుతో వింత ప్రయోగాలు చేస్తూ, పాలిటెక్నిక్ విద్యార్థుల చదువును అవమానిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపలు సక్రమంగా ఇవ్వకుండా వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తిరుగుతూ డ్రామాలు ఆడడం మానేసి, తెలంగాణలో విద్యా విధ్వంసంపై నోరు విప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు సాధించేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్ఠానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్

నిజామాబాద్, ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య):



మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అవినీతి 'బొజ్జ'

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక అక్రమ రవాణా దారులు, తదితరుల నుంచి జయరాజ్ ఆదేశాలకు అనుగుణంగా డబ్బు వసూలు చేసి ఆయన కూతురు బ్యాంకు ఖాతాకు ఆన్‌లైన్‌లో బదిలీ చేశానన్న డ్రైవర్ యాదయ్య వాంగ్మూలం ఆధారంగా మరింత నిశితంగా దర్యాప్తు జరుగుతుందని ఏసీబీ అధికారులు చెప్పారు. తమ దర్యాప్తులో కారు డ్రైవర్ వాంగ్మూలం కీలకమైందన్న ఏసీబీ అధికారులు.. జయరాజ్ ఇంట్లో రూ.10.03 లక్షల నగదు, రూ.19.86 లక్షల ఎల్ఐసీ, మ్యాక్స్ లైఫ్ పొదుపు పాలసీలు, రూ.40 లక్షల విలువైన మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలను గుర్తించారు. ఇంకా రూ.37.23 లక్షల విలువైన 629 గ్రాముల బంగారం ఆభరణాలు, రూ.10.67 లక్షల విలువ గల గృహోపకరణాలు, పోస్టాఫీసు పొదుపు పథకాల్లో రూ.20.86 లక్షల పెట్టుబడులు, 3 బ్యాంకు ఖాతాల్లో రూ.71.27 లక్షల నిల్వలున్నట్లు తేలిందని ఏసీబీ అధికారులు తెలిపారు. జయరాజ్ తన అక్రమార్జనను స్థిరాస్తులుగా మార్చుకున్నా రు. బోడుప్పల్‌లో రూ.40. లక్షల విలువైన జీ ప్లస్ టూ భవనం, కేపీహెచ్‌బీ కాలనీలో రూ. 32.81 లక్షల విలువైన ఫ్లాట్, కీసరలో రెండు ఫ్లాట్లతోపాటు తుంగతుర్తి, తుప్రాన్, సూర్యాపేటల్లో ఐదు ఇళ్ల స్థలాలు.. 3.21 ఎకరాల వ్యవసాయ భూమి ఆయన కొనుగోలు చేశారని అధికారులు తెలిపారు. ఈ ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ రూ.3.06 కోట్లు కాగా, మార్కెట్ విలువ పలు రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఇటీవల భూపాలపల్లి జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న జయరాజ్.. 2009-16 మధ్య రంగారెడ్డి జిల్లా గనులశాఖ ఏడీగా పని చేశారు. తాండూరులోని ల్యాటరైట్ వ్యాపారితో 2012లో వాటాదారుడిగా ఉన్నట్లు భూపాలపల్లి కలెక్టరేట్‌లో దొరికిన రికార్డులు తెలిపాయి. ప్రస్తుతం ఆయన ములుగు జిల్లాకూ ఇన్‌చార్జిగా ఉన్నారు.

## ఏపీసీపీడీసీఎల్ మరో కీలక ముందడుగు

గుంటూరు, ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీఎం'కుసుమ్ పథకం కింద గ్రిడ్‌కు అనుసంధానం చేయబడుతున్న తొలి సోలార్ పవర్ ప్లాంట్‌గా పల్నాడు జిల్లా ఎన్.ఎన్ (నెహ్రూ నగర్) తండా 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్. ఎన్.ఎన్. తండాలో 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సీఎండీ పి.పుల్లారెడ్డి ప్రారంభించారు. మాచర్ల, పల్నాడు జిల్లా: ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకంలోని కాంపోనెంట్'అ కింద ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కార్యక్రమా న్ని ఏపీసీపీడీసీఎల్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వ్యవసాయ అవసరాలకు వినియోగించే 33/11 కేవీ ప్రత్యేక లేదా మిశ్రమ ఫీడర్లకు అనుసంధానమైన వ్యవసాయ పంపుసెట్లకు పగటిపూట సౌర విద్యుత్ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సీఎండీ తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ఆర్థిక సహాయం (అఈం) కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 65,000 వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో మొత్తం 191.5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఏర్పాటవుతోందని తెలిపారు. ఇందులో బాపట్ల జిల్లాలో 17 మెగావాట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 23 మెగావాట్లు, పల్నాడు జిల్లాలో 42.5 మెగావాట్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 109 మెగావాట్ల సామర్థ్యం ఉందన్నారు.

## మంగళగిలో మోడల్ రైతు బజార్

**5.9 ఎకరాల్లో రూ.18 కోట్లతో ఏర్పాటు**

గుంటూరు, (వార్త వేదిక సూర్య):

మంగళగిరిలో మోడల్ రైతు బజార్ నిర్మాణానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. అరబిందో ఫార్మా ట్రస్ట్ రూ. 18 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిడమర్రు రైల్వే గేట్ దగ్గర రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తోంది. మొత్తం 5 ఎకరాల 90 సెంట్ల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో రిటైల్, హోల్‌సేల్ కూరగాయలు, పండ్ల కోసం దీనిని ఏర్పాటు చేస్తున్నారు.ఈ మోడల్ రైతు బజార్‌లో 102 కూరగాయల స్టాళ్లు.. పండ్లు, పూల విక్రయాలకు 54 స్టాళ్లు.. ఇతర వస్తువుల కోసం మరో 60 షాపులు ఏర్పాటుకానున్నాయి.



# రంగారెడ్డి

# 108 అంబులెన్స్ లోనే మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

### సమయస్ఫూర్తి చాటిన అంబులెన్స్ సిబ్బంది - తల్లీబిడ్డ క్షేమం



మహేశ్వరం ఆగస్టు 27 వార్త వేదిక

మహేశ్వరం మండలం కేసీ తండాకు చెందిన రాహుల్, రీతూ దంపతులకు 108 అంబులెన్స్ లోనే తీపి కబురు అందింది. రీతూకు మొదటి కాన్పు కావడంతో పురిటి నొప్పులు ఎక్కువగా రావడంతో కుటుంబ సభ్యులు మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని పేట్ల బురుజు ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో 108 అంబులెన్స్ లో రీతూను హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి.

వెంటనే అప్రమత్తమైన 108 సిబ్బంది – ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సురేందర్, పైలట్ యాదయ్య అంబులెన్స్ ను పక్కకు నిలిపి, ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్ లోనే సాధారణ కాన్పు (నార్మల్ డెలివరీ) చేశారు. రీతూ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఈఎంటి సురేందర్, పైలట్ యాదయ్యలను అభినందించారు. అనంతరం తల్లీబిడ్డలను మరిన్ని పరీక్షల నిమిత్తం పేట్లబురుజు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## మహేశ్వరం లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మహేశ్వరం ఆగస్టు 27 వార్త వేదిక సూర్య

మహేశ్వరం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం ఎక్స్‌రోడ్ వద్ద కల్లు కాంపౌండ్ యజమాని పల్లె రాజు (38) ఉదయం సుమారు 7:30 గంటలకు కాంపౌండ్ తెరవడానికి వచ్చాడు. అదే సమయంలో పక్కనే నివసించే స్వర్గగంటి బిక్షమమ్మ.. తమ ఇంటి ముందు అరుగుపై గణేష్ (40) పడుకుని ఉన్నాడని, ఎంత పిలిచినా స్పందించడం లేదని రాజుకు తెలిపింది. దీంతో రాజు అక్కడికి వెళ్లి గణేష్‌ను పరిశీలించగా ఎలాంటి స్పందన లేకపోవడంతో కదిలించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.మృతుడు గణేష్‌కు తల్లిదండ్రులు ఎవరూ లేరని, గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక భిక్షాటన చేస్తూ రోడ్లపైనే నిద్రిస్తూ ఉండేవాడని స్థానికులు తెలిపారు.అనారోగ్యంతో ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో సహజ మరణం చెంది ఉండవచ్చని ఫిర్యాదుదారు పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఫోటోను గుర్తించిన వారు లేదా అతని రక్త సంబంధికులు ఎవరైనా ఉంటే మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:8712662684, 8712579935

## దిల్వార్‌గూడలో వ్యక్తి అదృశ్యం

మహేశ్వరం, ఆగస్టు 27: వార్త వేదిక సూర్య



దిల్వార్‌గూడ గ్రామంలో ఆలూరి శ్రీకాంత్ (31) అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ మేరకు ఆయన బంధువు నర్రె జ్యోతి మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడకు చెందిన ఆలూరి శ్రీకాంత్ సుమారు ఐదేళ్ల క్రితం గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన మనీషాను వివాహం చేసుకున్నాడు.కొంతకాలం వారి సంసారం సజావుగా సాగినప్పటికీ, గత రెండేళ్లుగా కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత ఎనిమిది నెలల క్రితం విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ తర్వాత శ్రీకాంత్ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. గత వారం క్రితం కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీకాంత్‌ను గుర్తించగా, అప్పటి నుంచి దిల్వార్‌గూడలోని తమ బంధువు ఇంట్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో మార్చి 23న సాయంత్రం 7.30 గంటల సమయంలో జ్యోతి తన కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల గ్రామమైన బ్రహ్మణపల్లికి వెళ్లింది. రాత్రి 11.30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి శ్రీకాంత్ కనిపించలేదు. అతని సెల్‌ఫోన్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు తెలిసింది. పరిసర ప్రాంతాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. శ్రీకాంత్ ఎత్తు సుమారు 5.5 అడుగులు, తెల్లటి ఛాయ, ఓవల్ ముఖాకృతి కలిగి ఉంటాడని, తెలుగు మాట్లాడుతాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన సమయంలో బ్రౌన్ కలర్ షర్ట్, బ్లూ కలర్ నైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. శ్రీకాంత్ ఆచూకీ కనుగొని, కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారురాలు పోలీసులను కోరారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా పద్మశాలి సంఘం 39వ వార్షికోత్సవం

### గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి - కల్లేపల్లి రాజు

### పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 27(వార్త వేదిక సూర్య)

హైదరాబాద్ తానజినగర్ ఉప్పుగూడ లోని గురువారం ఘనంగా పద్మశాలి సంఘం 39వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..పద్మశాలి సమాజం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, ఐక్యత, సామాజిక సేవ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఉప్పుగూడ అధ్యక్షులు వనం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మన్నే సత్యనారాయణ, కోశాధికారి వనం మహేందర్, జనరల్ సెక్రెటరీ చింతకింది మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దిండిగల శ్రీకాంత్, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై బిఆర్ఎస్ బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ

సికింద్రాబాద్ ఆగస్టు 27(వార్త వేదిక సూర్య)




ఓటర్ల జాబితాపై బిఆర్ఎస్ బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ..అధికారిక బిఎల్ఓలతో సన్నిహిత సమన్వయం కొనసాగిస్తూ, ఓటర్లకు సంబంధించిన ప్రక్రియపై వారికి అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన దస్తావేజుల సమర్పణ, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కంది నారాయణ, రాజేష్, పాక సాయి, బాలాజీ, అశ్విన్, వినోద్, ప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియకు మరింత బలోపేతం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 27(వార్త వేదిక సూర్య)



ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియకు మరింత బలోపేతమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ నాగార్జున కమ్యూనిటీ హాలో లో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను బలోపేతం చేయడం, ఓటర్లకు అవగాహన కల్పించడం, ముఖ్యంగా కొనసాగుతున్న ఎన్నికల జాబితా సవరణ కార్యక్రమాలకు సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా ఈ గ్రామ సభలు, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఆర్ఓ జ్యోతి, డిసిపి సుధీర్ సింగ్ బిఎల్ఓ అఖిల తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

### - పురాణ కాలం నుంచి కొనసాగుతున్న పవిత్ర సంప్రదాయం

రాజేంద్రనగర్, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) :



రాఖీ పౌర్ణమి లేదా రక్షాబంధన్ భారతీయసంస్కృతిలో అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యా యత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగ. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగకు పురాణాల్లో కూడా విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. పురాణ కథనం ప్రకారం.. ఒకసారి శ్రీకృష్ణుడి వేలికి గాయం కావడంతో రక్తం కారింది. అది గమనించిన ద్రౌపది వెంటనే తన చీర కొంగును చింపి ఆయన వేలికి కట్టింది. ద్రౌపది చూపిన ఆప్యాయతకు శ్రీకృష్ణుడు సంతోషించి, ఆమెను ఎల్లప్పుడూ రక్షిస్తానని మాట ఇచ్చినట్లు పురాణ కథనం. అనంతరం కౌరవుల సభలో ద్రౌపదికి అవమానం జరిగినప్పుడు శ్రీకృష్ణుడు ఆమె గౌరవాన్ని కాపాడాడని మహాభారత కథనం. ఈ సంఘటనను రక్షాబంధన్ భావనకు ప్రతీకగా భావిస్తారు. ఇదే విధంగా మరో పురాణ గాథ ఇంద్రుడు, ఇంద్రాణికి సంబంధించినది. దేవాసుర సంగ్రామంలో ఇంద్రుడికి విజయం కలగాలని కోరుకున్న ఇంద్రాణి పవిత్రమైన రక్షాసూత్రాన్ని ఇంద్రుడి చేతికి కట్టిందని పురాణాల్లో పేర్కొంటారు. ఆ రక్షాసూత్రం ఇంద్రుడికి ధైర్యం, విజయాన్ని ప్రసాదించిందని విశ్వాసం.రక్షాబంధన్ కేవలం సోదరుడి చేతికి సోదరి రాఖీ కట్టే పండుగ మాత్రమే కాదు. పరస్పరం ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసుఖాల్లో తోడుగా ఉండటం, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవడం ఈ పండుగ ప్రధాన సందేశం. రాఖీ కట్టిన అనంతరం సోదరీమణులు సోదరుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కోరుకుంటారు. సోదరులు తమ సోదరీమణులకు కానుకలు అందించి జీవితాంతం అండగా ఉంటామని భరోసా ఇస్తారు. నేటి ఆధునిక జీవన విధానంలో చదువులు, ఉద్యోగాలు,వ్యాపారాల కారణంగా కుటుంబ సభ్యులు దూరంగా ఉన్నప్పటికీ రక్షాబంధన్ వారందరినీ భావోద్వేగంగా దగ్గర చేస్తోంది. ప్రత్యక్షంగా కలుసుకోలేని వారు కూడా రాఖీలు, కానుకలు పంపించుకుంటూ తమ అనుబంధాన్ని చాటుకుంటున్నారు. రాఖీ ఒక సాధారణ దారం కాదు.. అందులో ప్రేమ, విశ్వాసం, బాధ్యత, ఆప్యాయత అనే బలమైన భావాలు ముడిపడి ఉంటాయి. భారతీయ కుటుంబ వ్యవస్థలోని విలువలను తరతరాలకు అందిస్తూ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే పండుగగా రక్షాబంధన్ ప్రత్యేకతను సంతరించుకుంది.

ప్రేమానుబంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ప్రతి కుటుంబంలో సంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిద్దాం.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

### - భావన ఋషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో హోమం, గాయత్రీ ధారణ, అన్న వితరణ



రాజేంద్రనగర్, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య ) :

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి నగర్‌లో ఉన్న శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో శుక్రవారం ప్రత్యేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా హోమం, గాయత్రీ ధారణ, అన్న వితరణ వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవాభావం పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పద్మశాలి కులబాంధవులు, కుటుంబ సభ్యులు, పెద్దలు, యువతీ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ట్రస్ట్ ప్రతినిధులు కోరారు. రాఖీ పౌర్ణమి పవిత్రతను చాటుతూ అందరూ సమష్టిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా హోమ కార్యక్రమంలో పాల్గొనే వారు సకాలంలో ట్రస్ట్ భవన్‌కు చేరుకోవాలని, గాయత్రీ ధారణ మరియు అన్న వితరణ కార్యక్రమా లను కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.పద్మశాలి కులబాంధవులందరూ కుటుంబ సమేతంగా హాజరై రాఖీ పౌర్ణమి వేడుకలను ఆధ్యాత్మికత, ఐక్యత, సేవాభావంతో ఘనంగా నిర్వహించాలని ట్రస్ట్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

## భక్తి, ఐక్యతకు ప్రతీకగా పద్మశాలి సంఘం ప్రత్యేక కార్యక్రమం

### అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 27(వార్త వేదిక సూర్య)



శుక్రవారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తి, ఐక్యతకు ప్రతీకగా పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్వర్యంలో ఉదయం 06:00 గంటలకు అంబర్ నగర్ ఏకశిలా మెడికల్ షాప్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేస్తున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమానికి పద్మశాలి కులబంధువులు, సంఘ సభ్యులు మరియు భక్తులు తమ కుటుంబ సమేతంగా హాజరై గాయత్రి హోమం, జంజరం పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సంఘం అధ్యక్షులు మంద జగన్ కోరారు. అదేవిధంగా పద్మశాలి బంధువులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# కాటేదాన్ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

### - ప్రజల నుంచి విశేష స్పందన

రాజేంద్రనగర్, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) :



కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో గురువారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, తప్పులు ఉంటే సవరణలు చేసుకునే విధానంపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త ఏఎంసీ రాఘవ రెడ్డి, విజయేందర్, విడెం రమేష్ . అలాగే బూత్ స్థాయి అధికారులు నాగమణి, మాధవి, అనిత, కనకవ్వ, సుజాత, భానుప్రియ, గీత, బూత్ స్థాయి ఏజెంట్లు కిషోర్, శ్రీకాంత్ రెడ్డి, ఏ. నాగరాజ్, ఎస్. హనుమంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 100
శుక్రవారం 28 ఆగస్టు 2026



## జాలే తిలక్‌రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య):-







చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికీ చెందిన జె యన్ ఆర్ యువసేన కాలే విష్ణు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బిన్ రెడ్డి నగర్ ప్రాంతంలో మన యువ నాయకులు జాలే తిలక్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా శాంతి నికేతన్ ఫౌండేషన్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో తిలక్ రెడ్డి గారితో కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు బోజనాలు వడ్డించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు పీఎస్సీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి

ఈ సందర్భంగా జాలే బ్రదర్స్ మాట్లాడుతూ అన్నదానమే ప్రాణశక్తికి మూలం అందుకే అన్నదానం చేయడం అంటే ప్రాణాన్ని దానం చేయడంతో సమానం అన్నారు.. అదే విధంగా ఏ దానం చేసినా ఎదుటివారికి పూర్తి తృప్తి కలుగుతుందో లేదో కానీ ఆకలి తీర్చే అన్నదానం మాత్రం కడుపు నింపి పరిపూర్ణ సంతృప్తిని ఇస్తుంది అన్నారు.. అలాగే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు ఆహారాన్ని భగవంతుని స్వరూపంగా భావించి అతిధులను ఆకలితో ఉన్నవారిని దైవంతో సమానంగా చూసి వారికి సేవ చేయాలని వారి అనుచరులకు సూచించారు అదే విధంగా అన్నదానం చేసేటప్పుడు మనసులో ప్రేమ చేతల్లో ఆత్మీయత కలిగి ఉండాలని అన్నారు.. ఎలాంటి ఆశ లేకుండా చేసే సహాయం మనిషిని మానవత్వానికి ప్రతీ రూపంగా నిలబెడుతుంది అని అన్నారు అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలములోని వృద్ధులకు పండ్లు బ్లడ్ పంపిణీ చేసినారు

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జాలే బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ రెండో దశపై.. అవగాహన సదస్సు



**- ఓటరు హక్కును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: ఎస్. వెంకటేష్**

రాజేంద్రనగర్, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రెండో దశపై అవగాహన సదస్సు కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో నిర్వహించారు. పార్టీ ప్రతినిధులు, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 24 రోజులపాటు అధికారులు జారీ చేసే నోటీసులను ప్రతి ఓటరు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. నోటీసులకు అనువైన పత్రాలను వీలైనంత త్వరగా జతచేసి సమర్పించి తమ ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఓటరు జాబితాలను ప్రతి బూత్ స్థాయి ఏజెంట్-2 క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హత ఉన్నప్పటికీ ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి కొత్తగా ఓటరుగా నమోదు చేయించాలనిసూచించారు. అనుమానాస్పద ఓటర్లు ఉన్నట్లయితే ఫారం-7 ద్వారా అభ్యంతరాలు నమోదు చేయాలని తెలిపారు.

బూత్ స్థాయి ఏజెంట్-2లు, బూత్ స్థాయి అధి కారులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాలను పరిశీలించాలని, అనుమానాస్పద ఓటర్లను గుర్తించ డంతో పాటు ఎప్పటికప్పుడు జాబితాను పరిశీలిస్తూ ముందుకు సాగాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ రాఘవరెడ్డి, విజయేందర్, వీడం రమేష్, ప్రకాష్, నాగమణి, మాధవి, అనిత, కనకవ్వ, సుజాత, హేమలత, భానుప్రియ, సంధ్య, గీత తదితరులతో పాటు బీఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లు ఉప్పల్ శ్రీనివాస్, అశోక్ కుమార్, కిష్టప్ప, రామకృష్ణ, పుష్ప, పద్మ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు తగ్గించడం సిగ్గుచేటు




**- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి: కూనంనేని సాంబశివరావు**

రాజేంద్రనగర్, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) :

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం, ఉన్న వేతనాలను సైతం తగ్గించడం సిగ్గుచేటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు పెంచుతామని ప్రకటించి అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు కె. ఏసురత్నం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, కార్యదర్శి బి. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించిన నేపథ్యంలో మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో మున్సిపల్ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లించడం అన్యాయమన్నారు. రెండో పీఆర్సీని అమలు చేయడంతోపాటు జీహెచ్ఎంసీలో చెల్లిస్తున్న వేతనాలను అన్ని కార్పొరేషన్లలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు నెలకు కనీసం రూ. 26 వేల వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రంలోని కార్మిక సంఘాలు ఏకమై బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్



కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, వితంతు పింఛన్, వృద్ధాప్య పింఛన్ వంటి ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు, వాటర్ సప్లయ్ సిబ్బంది, శానిటరీ జవాన్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాలను తగ్గించి చెల్లిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కె. రత్నం మాట్లాడుతూ విధి నిర్వహణలో లేదా అనారోగ్యంతో మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల్లో ఒకరికి, అలాగే 60 ఏళ్లు నిండిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి మానవతా దృక్పథంతో ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ మహాధర్నాలో యూనియన్ నాయకులు వై. శ్రీనివాస్, అజయ్, సతీష్, టి. ఆనంద్, కౌసర్ బి, మహేందర్, తిరుపతి, అశోక్, నరసింహులు, యాదగిరి, రామ్‌చందర్, కిరణ్, ప్రభాకర్, రమేష్‌తోపాటు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## ఇందిరా పార్క్ వద్ద ఉపాధ్యాయుల మహాధర్నా

**- సీపీఎస్ రద్దు చేయాలి.. పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి**

రాజేంద్రనగర్, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) :






ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సుమారు 40 మంది ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ చావ రవి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే పైపై మెరుగులు దిద్దడం కాకుండా, విద్యారంగంలోని సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని, వేతన సవరణ సంఘం నివేదికను తెప్పించి రెండో వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు అందించి మెరుగైన వైద్య సేవలు కల్పించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు అర్హత మార్కులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహా ధర్నా ఉపాధ్యాయులు, ఉద్యోగుల నినాదాలతో జనసంద్రంగా మారింది. షాద్‌నగర్ మహిళా ఉపాధ్యాయుల బృందం కూడా ధర్నాలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ధర్నాలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, మండల అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌తో పాటు సీత్య నాయక్, సాధత్ అలీ, ఖాలిద్, శ్రీనివాస్ రెడ్డి, గోపాలకృష్ణ, బాలకృష్ణ, నాగమణి, కృష్ణయ్య, పరమేశ్, రాజు, కర్నాకర్, ఉమామలతి, ఫారాన్న బేగం, శిరీష, శ్యామల, కృష్ణారెడ్డి, మాణిక్యం రెడ్డి, మాధవి, అనురాధ, వైద్యానాథ్, అయేషా, శ్రీధర్, పద్మలత, లక్ష్మారెడ్డి, కల్పన, సురేష్, లోకేష్, చంద్రకళ, విజయ్, మహేష్, శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో హుండీ చోరీ

మహేశ్వరం ఆగస్టు 27 వార్త వేదిక సూర్య





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని ప్రసిద్ధ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి అమ్మవారి గర్భాలయంలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లాడు. స్థానికులు, ఆలయ వర్గాల కథనం ప్రకారం.. దొంగ బైక్ పై ఆలయానికి వచ్చి, ఎవరూ లేని సమయం చూసి దర్జాగా హుండీని ఎత్తుకెళ్లాడు. ఉదయం ఆలయానికి వచ్చిన పూజారికి హుండీ కనిపించకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న ఆలయ కమిటీ సభ్యులు ఆదిబట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఆలయంలో భద్రత కరువైందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మస్కుల కృష్ణయ్య ఇండియన్ ఆయిల్ షిల్లింగ్ స్టేషన్ ప్రారంబించిన కేతావత్ బీల్యా నాయక్ కోనేరు ప్రభు ప్రసాద్





దేవరకొండ ఆగస్టు 27 ( వార్తా వేదిక సూర్య ):-

పీఏపల్లి మండల పరిధిలోని అజ్మపురం గ్రామ పంచాయితీ పరిధిలోని వస్కుల కృష్ణయ్య ఇండియన్ ఆయిల్ షిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులు సద్వినియోగం చేసుకోవాలని స్వయంకృస్తూ ఎదిగిన కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో కోనేరు ప్రభు ప్రసాద్,గడ్డంపల్లి నాగార్జున రెడ్డి, అజ్మపురం సర్పంచ్ గుండాల నాగమణి శ్రీనివాస్ మాజి సర్పంచ్ ఇరుగుదిండ్ల రామకృష్ణ ఆదిరాల నాగెష్, సిపిఎం డివిజన్ కార్యదర్శి కంబాలపల్లి ఆనంద్, మాజి సర్పంచ్ గాసిరాం నాయక్, అజ్మ పురం మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య పెద్దమునిగల్ మాజీ ఎంపిటిసి మురళీకృష్ణ దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వొకేట్ ఉమ మహేశ్వర్ , మాజీ ఉపసర్పంచ్ ముడిగ పర్వతాలు మల్లాపురం డీలర్ వెంకటరెడ్డి గార్లపాటి శేఖర్ టిడిపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి హరి నాయక్, రాజు నాయక్,మోతిరాం నాయక్, కిరణ్ నాయక్, నర్సింహ నాయక్, జైపాల్ నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు కుటుంబ సభ్యులు ఈ ప్రాంత ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కస్తూర్బా హాస్టల్ ఎదుట ఏబీవీపీ ధర్నా






**దేవరకొండ ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ):-**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా హాస్టల్ ఎదుట ఏబీవీపీ ధర్నా చేసి ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఏబీవీపీ డిమాండ్

కస్తూర్బా హాస్టల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినీ ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తూ

ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి కస్తూర్బా హాస్టల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థినీ రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై విద్యార్థులు చేసిన ఆరోపణల ప్రకారం కెమిస్ట్రీ లెక్చరర్ మరియు ఫిజిక్స్ లెక్చరర్ వేధింపులు, తరగతి గదిలో పరుష పదజాలంతో దూషించడం, చదువులో వెనుకబడుతున్నామనే ఒత్తిడి వంటి కారణాలతో వారు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. అదేవిధంగా విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డారు తరుణంలో వారిని హాస్పిటల్ తరలించకుండా వారితో లెటర్లు రాపిచ్చుకొని ఈ ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన యాజమాన్యంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ఈ ఘటనకు కారణమైన లెక్చరర్స్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ. విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లెక్చరర్లపై చర్యలు తీసుకోవాలని గోపీచంద్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు భయరహితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బాధితుల్లో ఆదిరాల వైష్ణవి మరో విద్యార్థిని బాపిశాక భానును వీరిద్దరూ కొండమల్లేపల్లి కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్నారని తెలిపారు. దేవరకొండ ఆర్డిఓ మేడం గారికి విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తెలియజేస్తుంది అని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర జాయింట్ సెక్రటరీ నూతనగంటి గణేష్, శివరామరాజు, కె గోవింద్ , దెల బాల్ రాజు ,హమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్



## పెద్దమ్మ తల్లి పండుగ మహోత్సవంతో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్


**దేవరకొండ ఆగస్టు 27 (వార్తలు వేదిక సూర్య):-**



దేవరకొండ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో గల పెద్దమ్మ తల్లి పండుగ మహోత్సవంతో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. ఈ సందర్భంగా యాదవ్ సంఘం నాయకులు కేతావత్ బీల్యా నాయక్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పున్యమూర్తి లింగం యాదవ్, ఎసమోని గణేష్,దీప రవికిషోర్ రెడ్డి,గోద ముత్యాలు గౌడ్,రామ కృష్ణ చారి,విజయ్, వీరయ్య,హరి నాయక్, కిరణ్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లంకి వారి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్

**దేవరకొండ ఆగస్టు 27 (వార్తలు వేదిక సూర్య):-**



చింతపల్లి మండలం కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి ఎల్లంకి అశోక్ అన్న యాదయ్య,దనమ్మ గారి కుమారుడు వికాస్--అఖిల గార్ల రిసెప్షన్ కార్యక్రమం సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో ఎల్లంకి అశోక్,హరి నాయక్, కిరణ్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఆగస్టు 27 (వార్తలు వేదిక సూర్య ):-**



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ కుమారుడు సాయిరామ్ యాదవ్--మౌనికల వివాహ వేడుకలు హైదరాబాద్ లోని శ్రీమంత్ర కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తోటకూరి పరమేష్,సర్పంచులు రైనబోయిన శ్రీను, కావటి వెంకటేష్, పంది హరికృష్ణ, షేక్ ఇస్మాయిల్,శ్రీమర్ల శ్రీను,నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లా జైలును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర



### భద్రతా పరంగా పటిష్ట చర్యలు చేపట్టాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచనలు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 27 (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం నల్లగొండ జిల్లా జైలును సందర్శించి జైలు భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్‌తో కలిసి జైలు పరిసరాలు, భద్రతా విధానాలు, సెక్యూరిటీ పాయింట్లు, ప్రవేశ--నిష్క్రమణ ప్రాంతాలను పరిశీలించి, భద్రతాపరంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జైలు భద్రతకు సంబంధించి సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ వ్యూలో అవసరమైన సూచనలు, సలహాలను జైలు సూపరింటెండెంట్‌కు జిల్లా ఎస్పీ అందజేశారు. జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జైలు భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, భద్రతాపరంగా అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఎస్పీ సూచించారు. సెక్యూరిటీ పాయింట్ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా చూడాలని తెలిపారు.

అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించే విధంగా ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జైలులో భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, లోటుపాట్లు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దాలని తెలిపారు. జైలు భద్రత విషయంలో పోలీసు శాఖ, జైలు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పరస్పరం సమాచారాన్ని పంచుకుంటూ, సమన్వయంతో పనిచేయడం ద్వారా జైలు భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. జైలు సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, అప్రమత్తతతో పాటు నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. భద్రతా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్శనలో జైలు సూపరింటెండెంట్, జైలు అధికారులు, సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గ సోదరసోదరీమణులకు రాఖీ శుభాకాంక్షలు

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఆగస్టు 27 (వార్త వేదిక సూర్య ):-**

దేవరకొండ నియోజకవర్గ సోదరసోదరీమణులందరికీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమానురాగాలకు, ఆత్మీయతకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి, అనుబంధాలకు తార్కాణమని పేర్కొన్నారు.ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు జీవితాంతం అండగా ఉండాలని, వారి క్షేమాన్ని కోరుకుంటూ ప్రేమతో రక్షా బంధనాన్ని కట్టడం ఎంతో గొప్ప సంప్రదాయమని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. రక్షాబంధన్ భారతీయ జీవన విలువలు, కుటుంబ బంధాల ఔన్నత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రజల్లో సోదరభావం, ప్రేమానురాగాలను మరింతగా పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రేమాను బంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన కోరారు

# వాస్తవం లేని ఆరోపణలు



### కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు

### డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) ;**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తిమ్మాజిపేట ఎస్సైతో పాటు పోలీసులపై పాలమూరు మహేందర్ చేసిన ఆరోపణలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. సీఐ, అదనపు ఎస్పీ స్థాయిలో విచారణ నిర్వహించడంతో పాటు సంఘటనకు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీలను కూడా పరిశీలించినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న ఆధారాలు, ఫుటేజీలను పరిశీలించినప్పటికీ పోలీసులపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు.

కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదని డీఎస్పీ పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు పూర్తి స్థాయిలో విచారణ జరిపామని, విచారణలో లభించిన ఆధారాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. పోలీసులపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు.ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేయడమే ఉద్దేశంగా మీడియా సమావేశం నిర్వహించినట్లు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు తెలిపారు. కేసు విషయంలో ఎలాంటి అపోహలకు తావులేకుండా చట్టపరమైన ప్రక్రియ ప్రకారం దర్యాప్తు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## నర్సింగ్ సిబ్బంది ఆందోళన కు మద్దతు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 27 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఆగస్టు 26 న నర్సింగ్ సిబ్బంది ఆందోళనకు.. తెలంగాణ ఆల్ నర్స్ ఫెడరేషన్ పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వల్లపుదాసు భూలక్ష్మి తెలిపారు. బుధవారం సాయంత్రం నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లి నర్సింగ్ సిబ్బందిని కలిసి నైతిక మద్దతును తెలియజేసిన టి.ఏ.ఎన్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు వల్లదాసు భూలక్ష్మి మాట్లాడుతూ. రాత్రింబవళ్లు రోగులకు సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బంది పట్ల అనుచితమైన పదజాలం వాడడం, ఒత్తిడికి గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నది. ఓకే నెలలో 14 మందికి ఇచ్చినటువంటి మెమోలను వెనక్కు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం. విధుల్లో ఉండే నర్సింగ్ సిబ్బందికి త్రాగునీరు డ్రెస్ చేంజింగ్ రూమ్, వాష్ రూమ్ , వగైరా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, పని ప్రదేశంలో భద్రతను కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ప్రతి చిన్న విషయాలకు మెమోలు ఇవ్వడం.. వారాంతపు ఆఫ్ లను కట్ చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆందోళన గురించి పారదర్శకమైన, నిష్పక్షపాతమైన న్యాయ విచారణ చేపట్టి నర్సింగ్ సిబ్బందికి న్యాయం చేకూర్చాలని తెలంగాణ ఆల్ నర్సెస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 100
శుక్రవారం
28 ఆగష్టు 2026

# తప్పుల్లేని ఓటర్ జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**

**నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను ఆధారాలతో పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను అప్లోడ్ చేసిన కలెక్టర్,**

**వెన్నిచర్లలో నోటీసుదారులతో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

కొల్లాపూర్, ( వార్త వేదిక సూర్య )

ఓటర్ జాబితాలోని చిన్నచిన్న తప్పులను సరిచేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా స్పష్టమైన, ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని, అందులో భాగంగానే నోటీసుదారులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.

బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నిచర్ల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లతో బీఎల్వో స్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హియరింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను యాప్ లో అప్లోడ్ చేసిన జిల్లా కలెక్టర్, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న వివరాలు, ఆధారాలు, అభ్యంతరాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

గ్రామ పరిధిలో మూడు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మొత్తం 3010 మంది ఓటర్ల ఉండగా కేవలం 43 మంది ఓటర్లకు చిన్నచిన్న తప్పులను సరి చేసేందుకు నేటి నిర్వహించిన గ్రామ సభకు 43 మంది ఓటర్లు హాజరైనట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, ఓటర్ జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన పత్రం అని అన్నారు. జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండటంతో పాటు, నమోదైన ఓటర్ల వివరాలు కూడా




ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అంశాలపై సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణలు, అవసరమైన ఆధారాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరికి తన వాదనను వినిపించే అవకాశం కల్పించాలని, వారు సమర్పించే ఆధారాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకూడదు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలు కూడా కొనసాగకుండా చూడాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలోని ప్రతి నమోదును నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన సవరణలను ఆధారాల ఆధారంగా మాత్రమే చేపట్టాలని సూచించారు.

ఓటర్ల పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత ఆధారాలతో వాటిని సరిచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ఉద్దేశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించి, ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రక్రియను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

హియరింగ్‌కు హాజరయ్యే ప్రతి ఓటరును బాధ్యతాయుతంగా విచారించి, వారు సమర్పించే పత్రాలను పరిశీలించాలని బీఎల్వోలకు సూచించారు. హియరింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు ప్రధానంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిళ్లు, పక్షపాతాలకు అవకాశం లేకుండా ప్రతి అభ్యర్థనను సమాన దృష్టితో పరిశీలించాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఓటరు తమ ఓటర్ వివరాలను పరిశీలించుకోవాలని, గ్రామంలో మూడు పోలింగ్ కేంద్రాల పరిధిలో అందజేసిన నోటీసులు తక్కువగానే ఉన్నాయని , ఒకేరోజు నిర్వహిస్తున్న గ్రామ సభ ద్వారా ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వాన్ని బీఎల్వోలు అందించాలని తెలిపారు.

గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ద్వారా ఓటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, తుది ఓటర్ జాబితా మరింత స్పష్టంగా, ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ జాబితాకు ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, బీఎల్వో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

వెన్నిచర్లలో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత నిబంధనల ప్రకారం పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.

గ్రామంలో మంచి చెరువు ఉందని, గ్రామంలోని ప్రజలు మంచి పంటలు పండించి జీవనోపాధి లక్ష్యంగా రాణించాలన్నారు.

గ్రామానికి అవసరమైన మీసేవ కేంద్రాన్ని మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తాహసిల్దార్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ , బి ఎల్ వోలు సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు**

**ఏడుగురు మృతి...కొందరికి తీవ్ర గాయాలు**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రులు**

**తోణ సహాయక చర్యలకు అధికారులకు ఆదేశాలు**

పల్నాడు,ఆగస్ట27( వార్త వేదిక సూర్య ):

పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు. కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయవాడ నుంచి తిరుపతి

వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం-రతికి గురి చేసింది. ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని లోకేశ్ పేర్కొన్నారు. చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంరతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా అదనపు ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు వేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం సహా అన్ని కోణాల్లో విచారణ చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాం-రతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబాలకు పల్లా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని

పల్లా శ్రీనివాసరావు ఆకాంక్షించారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద మృతదేహాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ప్రమాద ఘటనపై పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. చిలకలూరిపేట పట్టణంలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడు జరగలేదని.. ప్రమాదంలో ఏడుగురు చనిపోవడం తనను కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు.

# ఖేలో ఇండియా సంవాద

**దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం**

**క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు**

న్యూఢిల్లీ,ఆగస్ట27( వార్త వేదిక సూర్య ):



దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# రోబోటిక్ వైద్యం ద్వారా మెరుగైన ఫలితాలు

**డాక్టర్ క్రిష్ణ చౌదరి**

నాగర్ కర్నూల్ :- ( వార్త వేదిక సూర్య )

రోబోటిక్ వైద్యంతో పేషెంట్లు మెరుగైన ఫలితాలు పొందవచ్చని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ క్రిష్ణ చౌదరి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్. క్రిష్ణ చౌదరి మాట్లాడుతూ రోబోటిక్, అడ్వాన్స్ లాప్రోస్కోపిక్ సర్జరీలతో సులభంగా క్లిష్టమైన చికిత్సలు- సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి లో అందుబాటులో ఉందని అన్నారు.సాధారణంగా 24 గంటల సుదీర్ఘ సమయం పట్టే అత్యంత క్లిష్టమైన పేగు ఆపరేషన్లను సైతం లేటెస్ట్ అడ్వాన్స్ లాప్రోస్కోపిక్ విధానం ద్వారా అత్యంత విజయవంతంగా చేయగల సామర్థ్యం యశోద ఆసుపత్రిలో ఉందని స్పష్టం చేశారు. అలాగే కిడ్నీ, అండాశయ (ఓవరీ), గ్యాస్ట్రో ఎంటరాలజీ తదితర క్లిష్టమైన సమస్యలతో బాధపడే వారికి రోబోటిక్ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ అధునాతన రోబోటిక్ మరియు లాప్రోస్కోపిక్ విధానాల్లో కోత చాలా తక్కువగా ఉండటం వల్ల పేషెంట్లు ఆపరేషన్ తర్వాత తక్కువ సమయంలోనే కోలుకుని




తమ దైనందిన పనుల్లోకి త్వరగా వెళ్లవచ్చని ఆయన తెలిపారు.అంతేకాకుండా, ఈ అత్యాధునిక రోబోటిక్ మరియు లాప్రోస్కోపిక్ చికిత్సలకు పూర్తి స్థాయి హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ కూడా వర్తిస్తుందని, కాబట్టి రోగులు ఆర్థిక భారం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్లు సుదర్శన్ రెడ్డి, రాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక

**చైనా నిర్మిస్తున్న డ్యామ్‌తో భారత్‌కు ముప్పే**

**బ్రహ్మపుత్రపై చైనా డ్యామ్ ప్రకృతి విలయానికి నాంది**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న నిపుణులు**

న్యూఢిల్లీ : నేపాల్ విలయం తరవాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, వర్షపాతం వంటి సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికైతే ఒక అవగాహనా ఒప్పందం ఉంది. దాన్ని అయిదేళ్లకు ఒకసారి పునరుద్ధరించవచ్చు. ఒకవేళ డ్యామ్ నిర్మాణం తర్వాత చైనా దాన్ని పునరుద్ధరించకపోతే.. భారత్‌కు పెను సమస్యగా మారుతుంది. దీనికి తోడు ఈ నిర్మాణం చేపట్టే ప్రాంతంలో ప్రకృతి విపత్తులకూ ఆస్కారం ఎక్కువే. అందువల్ల భవిష్యత్తులో ఈ నదిలో టిబెట్ వైపు ఏదైనా విపత్తు సంభవిస్తే.. చైనా దాన్ని భారత్‌కు చేరవేయకపోతే ఈశాన్య రాష్ట్రాలు వరదల్లో మునిగే ప్రమాదం ఉంది. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. ఈ నదిపైనే చైనా ఏకంగా 167 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో భారీ జలవిద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మిస్తోంది. ఇందుకోసం డ్యామ్ నిర్మాణం చేపడుతోంది. చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా ఇది మడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో నీరు రెండువేల విటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో పైనుంచి పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా చేయొచ్చు. ఏటా 60వేల మెగావాట్ల విద్యుత్‌ను ఇది ఉత్పత్తి చేయగలదని చైనా చెబుతోంది. అయితే, ఈ నిర్మాణ ప్రాంతమే ఇప్పుడు భారత్‌కు సమస్యగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆ మధ్య చైనా

జియలాజికల్ సర్వే పర్యవేక్షణలో ఓ అధ్యయనం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం అడుగు భాగంలోనే 'పైజెన్ ఫాల్ట' (పగులు) ఉందని, ఇది అక్కడున్న రాళ్లను చీల్చుతున్నట్లుగా అందులో గుర్తించారు. ఈ బీటలు జల విద్యుత్ ప్రాజెక్టు సవిపంలో నిర్మించే డ్యామ్‌లు, రోడ్లు, వంతెనలు, సొరంగాల వంటి మౌలిక సదుపాయాలను గణనీయంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల భూకంపాలు సంభవిస్తే ఇక్కడ పరిస్థితిని అంచనా వేయడం కూడా కష్టమేనని నిపుణులు పేర్కొంటున్నారు. బ్రహ్మపుత్ర నదిపై భారత్‌లో కోట్లాది మంది ప్రజల జీవనం ఆధారపడి ఉంది. అస్సాం, అరుణాచల్ రాష్ట్రాల ప్రజలకు ఈ నదే ప్రాణాధారం. మామలుగానే ఏటా బ్రహ్మపుత్రలో వరదల కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడు చైనా ఈ డ్యామ్‌ను నిర్మించిన తర్వాత.. ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తి మెగా డ్యామ్ నుంచి ఒక్క పెట్టున అపార జలరాశిని విడుదలచేస్తే అది మన ఈశాన్య రాష్ట్రాల్లో విలయం సృష్టించే ప్రమాదం ఉంది. మరోవైపు, డ్యామ్ నిర్మాణం వల్ల బ్రహ్మపుత్రలో ప్రవాహం తగ్గిపోయినా పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయి. చైనా దిగువకు నీటికి విడుదల చేయకపోయినా.. నదిలో నీటి లభ్యత తగ్గితే సాగునీటికీ, తాగునీటికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకే బీజింగ్ మెగా డ్యామ్ సమస్యను ఎదుర్కొనేందుకు భారత్ కూడా 11వేల మెగావాట్ల సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ నదిలో నిర్మించతలపెట్టిన ఈ డ్యామ్.. ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు సాయపడుతుంది. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ' అని పిలుస్తున్నారు. చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం.

# రాఖీ పౌర్ణమి..

## అన్నా చెల్లెళ్ల ప్రేమకు ప్రతీక

హైదరాబాద్,ఆగస్ట27( వార్త వేదిక సూర్య ):

'రక్ష' అనగా రక్షణ, 'బంధన' అనగా కట్టడం. సోదరి తన సోదరుని క్షేమంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ చేతికి రాఖీ కడుతుంది.హామి: సోదరుడు ఎల్లప్పుడూ తనకు అండగా ఉంటానని, రక్షణగా నిలుస్తానని సోదరీమణులకు మాటిస్తాడు. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, శ్రావణ మాసం పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. దీనిని కొన్ని ప్రాంతాలలో 'జంధ్యాల పౌర్ణమి' అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఈ రోజే జంధ్యం ధరించేవారు కొత్త జంధ్యాన్ని మారుస్తారు. హిందువులు జరుపుకునే పండుగల్లో రాఖీ ఒకటి. ఈ వేడుక సోదర, సోదరీమణులకు మధ్య ప్రేమకు గుర్తుగా పేరుగాంచింది. రాఖీ కట్టిన తన సోదరికి సోదరుడు తన జీవితాంతం అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుడి మణికట్టుపై రాఖీకట్టి స్వీటు తినిపించి, హారతినిస్తారు. తనకు రాఖీ కట్టిన సోదరికి ఏదైనా చిరుకానుక బహుమతిగా ఇచ్చి జీవితాంతం కాపాడతానని హామి ఇచ్చినట్లుగా భావిస్తారు. శుక్రవారం అక్కాతమ్ముళ్లు ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోనున్నారు. ఈ రాఖీ పర్వదినంపై నాటి నుంచి నేటి వరకు అనేక పురాణాలు, కథలు ప్రచారంలో ఉన్నాయి. సోదరుడికి కట్టే రాఖీలు సోదరీమణులకు ఎంతో రక్షణ కవచంగా నిలుస్తాయని విశ్వాసం. మార్కెట్‌లో రుద్రాక్ష, స్టోన్, వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుందన్‌లు, మెరుపులు జరీతో పాటు స్పాంజితో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. పిల్లలను ఆకర్షించేందుకు కార్టున్ రాఖీలు కూడా వచ్చాయి.పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు ధరించేవారు. రానురాను అవి చిన్నగా మారిపోయాయి. మళ్లీ ఈ సంవత్సరం మార్కెట్‌లోకి పెద్దపెద్ద రాఖీలు దుకాణాల్లో దర్శనిమిచ్చాయి. ఈనెల 28న సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టుకోవచ్చని వేద పండితులు చెబుతున్నారు.

# ఫోన్ వాడొద్దన్న తండ్రి..బాలిక ఆత్మహత్య

హైదరాబాద్,ఆగస్ట27( వార్త వేదిక సూర్య ):

తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఓ బాలిక కఠిన నిర్ణయం తీసుకుంది. ఉప్పుగూడ రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి ప్రాణాలు తీసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడకు చెందిన ఓ బాలిక అస్తమానం ఫోన్‌లో గడిపేది. ఇది గమనించిన తండ్రి.. పలుమార్లు ఆమెను మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆ బాలిక.. ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత గురువారం ఉదయం ఉప్పుగూడ రైల్వేస్టేషన్ సవిపంలో శవమై తేలింది.

సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వెంటనే బాలిక వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జిందాల్ వర్సిటీలో లెక్చర్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట27( వార్త వేదిక సూర్య ):

బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హర్యానాలోని ప్రముఖ ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యనివర్సిటీ ఆహ్వానం అందింది. విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిం చడంతో పాటు వారిని ఉద్దేశించి 'డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర' ఇవ్వాలని యనివర్సిటీ కేటీఆర్‌ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. కేటీఆర్ రాక, ఆయన ఆలోచనలు, ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి, ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్‌కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టి సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ?యజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడవిని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లోనూ జిందాల్ గ్లోబల్ యనివర్సిటీ విశేష గుర్తింపు సాధించింది. గతంలో రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, భారత ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సహా పలువురు ప్రముఖులు జిందాల్ గ్లోబల్ యనివర్సిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేటీఆర్ ఈ ఆహ్వానాన్ని స్వీకరించి యనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులతో తన ఆలోచనలను పంచుకుంటారని యనివర్సిటీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# చాడలో నూతన పాఠశాల భవనం ప్రారంభం

- ఘనంగా ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- చాడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మాణం
- దాతల సహకారం అభినందనీయమని కొనియాడిన ఎమ్మెల్యే

**మోటకొండూరు, ఆగష్టు 27(వార్త వేదిక సూర్య):–** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం 'చాడా ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఆయన పాఠశాలలోని తరగతి గదులను, విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చి నూతన భవనం నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పాఠశాల నిర్మాణానికి విశేషంగా సహకరించిన చాడా ఫౌండేషన్ సభ్యులను, మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి,




సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీను ,పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, చాడా ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# అన్నా చెల్లెల అపరూపమే రక్షాబంధన్



**మోత్కూరు, ఆగస్టు 27( వార్త వేదిక సూర్య ):** అమ్మలాంటి ప్రేమను పంచే చెల్లి... ప్రాణానికి ప్రాణం ఆయువు అన్నయ్య... కొట్లాటలు అలకులు నడుము జీవితం మార్గంలో కష్టం వస్తే ముందుండేది వారిద్దరే. ఈ స్వచ్ఛమైన ప్రేమకు ఈ అనుబంధంలో ఎలాంటి స్వార్థం ఉండదు. కష్టసుఖాలలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన ఒకరినొకరుతోడుగా ఉంటారు. రాఖీ పండుగ రోజు ఆ చెల్లెలు అన్న చేతికి రాఖీ కట్టి తన ప్రేమను రక్షణగా కోరుతూ కృతజ్ఞతలు తెలియజేస్తారు. అన్నా చెల్లెళ్ళు అక్కాబిబితమ్ముళ్లు. రాఖీ పండుగ వచ్చిందంటే అన్నా చెల్లెలు అక్కా తమ్ముళ్లు తన అమూల్యమైన జ్ఞాపకాలలో జీవించేందుకు ఆ సర్వేశ్వరుడు సృష్టించిన పండుగే రక్షాబంధన్. మన దృష్టిలో ఈ ప్రపంచంలో అన్నా చెల్లెలు అక్కాబితమ్ముళ్ల ఒక తీయటి అనుబంధం, ఆ అపూర్వ కలయిక ఇది వెలకట్టలేని అనురాగం. ఆప్యాయతలు కలబోసిన ఋణాబంధం. తమ అక్కాబి చెల్లెలు ఎక్కడ ఉన్న, ఎంతటి స్థానంలో ఉన్నా ..నిండా నూరేళ్లుగా కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునే ప్రతి అన్నయ్య, మనసా వా.చ. కర్మణ కోరుకునే ఇలాంటి రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి అన్నాచెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ఇది నిదర్శనం.

# ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు



**మోత్కూరు, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ):** రక్షాబంధన్ పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీలు,తమ స్నేహితులు (అబ్బాయిలకు ) సోదర భావంగా బావించి రాఖీలు కట్టి తమ ప్రేమ ఆప్యాయతలను పెంపొందించి. రక్షాబంధన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేప చెట్టుకు రాఖీలు కట్టి ఈ. ఏడాది రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నట్లు విద్యార్థినీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ నోటీసులపై ఆందోళన వద్దు

- చందేపల్లి, చామపూర్ గ్రామాల్లో ప్రజలకు అవగాహన
- వివరాలు అందజేసి ఓటు హక్కును కాపాడుకోవాలి: జీపీవో మెరుగు మహేష్



**మోటకొండూరు, ఆగస్టు 27(వార్త వేదిక సూర్య):–** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు మోటకొండూరు మండలంలోని చందేపల్లి, చామపూర్ గ్రామాల్లో జీపీవో మెరుగు మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీవో మహేష్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లు లేదా వారి తల్లిదండ్రుల పేర్లు తప్పుగా నమోదు కావడం, ఓటరు లిస్టులో ఉన్న పేరుకు మరియు ఆధార్ వివరాలకు పొంతన లేకపోవడం, రెండు చోట్ల ఓట్లు ఉండటం వంటి కారణాలతో కొంతమందికి అధికారుల నుంచి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే, ఈ నోటీసులు అందుకున్న ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. నోటీసులు వచ్చిన వెంటనే అధికారులు అడిగిన పూర్తి వివరాలు, సరైన ధృవీకరణ పత్రాలు అందజేసి పొరపాట్లను సరిచేసుకోవచ్చని సూచించారు. ప్రజలు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, తమ అమూల్యమైన ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకారం అందించిన చందపల్లి సర్పంచ్ బోట్ల నాగేష్, చామపూర్ సర్పంచ్ వాటి లింగారెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ
- ప్రిన్సిపాల్ పావని కొటేశ్వరి



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 27, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే రాఖీ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కడుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ తమ అనురాగాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పావని కొటేశ్వరి విద్యార్థులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెళ్ల ప్రేమకు, రక్షణకు సంకేతంగా నిలిచే ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆమె పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,తో పాటు ఉపాధ్యాయులు యాదగిరి, రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సిందూజ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోత్కూరుకు చేరుకున్న108 అంబులెన్స్ ఆపదకు కష్టం వచ్చే సామాన్యులకు ఇబ్బందులయ్యే..

- వార్తకు స్పందించిన అధికారులు




**మోత్కూరు, ఆగస్టు 27 ( వార్తా వేదిక సూర్య );** మోత్కూరు తాలూక పరిధిలోని ఆత్మకూరు( ఎం) అడ్డగూడూరు ,మోత్కూరు మండలాల ప్రజలకు ప్రతినిత్యం ఉపయోగపడే మోత్కూరు అంబులెన్స్ గత నెల రోజులుగా రిపేర్ వెళ్లి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈనెల 26న ఆపదకు కష్టం వచ్చే.... సామాన్యులకు ఇబ్బందులు అయ్యే...... వార్త"ను "వార్త వేదిక సూర్య దినపత్రిక"లో ప్రచురించింది. ఈ వార్త"కు స్పందించిన 108 ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మరమత్తులకు వెళ్లిన 108 వాహనాన్ని గురువారం మోత్కూరుకు పంపించారు. దీంతో ఆయా మండలాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ "వార్త"ను వెలుగులోకి తీసుకొచ్చిన వార్తా వేదిక సూర్య ప్రతినిధి"కి కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి

- మానస విద్యామందిర్ మాజీ ఉపాధ్యాయుడు సంతోష్ మృతికి ఘన నివాళి
- బాధిత కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం
- సంతోష్ భార్యకు పాఠశాలలో ఉద్యోగం, కుమారుడికి ఉచిత విద్య
- చైర్మన్ ఉదారతపై సర్వత్రా ప్రశంసల వర్షం

**మోటకొండూరు /వార్త వేదిక సూర్య :–** ఆపదలో ఉన్న తమ పాఠశాల ఉపాధ్యాయుడి కుటుంబానికి నేనున్నాను అంటూ మానస విద్యామందిర్ హైస్కూల్ ( బిఎంఆర్ఎస్ ) చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన పాఠశాల మాజీ మ్యాథ్స్ టీచర్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయంతో పాటు, ఆ కుటుంబానికి శాశ్వత భరోసానిచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల మానస విద్యామందిర్ హైస్కూల్‌లో నిరునేముల సంతోష్ గతంలో మ్యాథ్స్ టీచర్‌గా పనిచేశారు. ఆయన అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సంతోష్ మృతికి సంతాపంగా బుధవారం పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయనకు అశ్రు నివాళులు అర్పించారు.

**మల్లారెడ్డి పెద్ద మనసు.. సంతోష్ కుటుంబానికి కొండంత అండ**

సంతోష్ అకాల మరణంతో పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న



ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి తక్షణమే స్పందించారు. ఆ కుటుంబం రోడ్డున పడకూడదన్న సదుద్దేశంతో ఆయన ఆ కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం, ఆ కుటుంబానికి శాశ్వత ఆర్థిక భద్రత కల్పించేందుకు సంతోష్ భార్యకు తమ పాఠశాలలోనే ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. సంతోష్ కుమారుడి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, తమ పాఠశాలలోనే అతనికి పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఉన్న ఒక ఉపాధ్యాయుడి కుటుంబానికి ఇంతటి అండగా నిలిచిన పాఠశాల చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి గొప్ప మనసుపై స్థానికులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్స్పండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సచిన్, పిఈటి శ్రీలత, నవనీత అనిఫ్, ఉపాధ్యా బృందం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



**మోత్కూరు, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య ) ;** కారు,టీవీఎస్ ఎక్సెల్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైన ఘటన గురువారం మండలంలోని అనాజీపురం ఎక్స్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు,తెలిపిన వివరాల ప్రకారం అడ్డగూడూరు మండలండి రేపాక గ్రామానికి చెందిన శివరాత్రి నర్సింహ్మా (65 ) పొడిచేడు నుండి టీవీఎస్ ఎక్సెల్ పై నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా తొర్రూరు నుండి హైదరాబాద్ వెళ్తున్న టి.ఎస్. 07 ఎఫ్ ఈ 2647 గల కారు వేగంగా వచ్చి టీవీఎస్ పై ప్రయాణిస్తున్న నర్సింహ్మాను డీ కొట్టడంతో అతని కాలు విరిగిపోయింది. స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియపర్చగా వారు సమీప ఆసుపత్రికి తరలించారు.

# సామాజిక ఐక్యతకు ప్రతీక రాఖీ పండుగ

- సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 27,(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు . అమ్మాయిలు సోదర భావంతో అబ్బాయిలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ సామాజిక ఐక్యతకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు . విద్యార్థులకు , ఉపాధ్యాయులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు . ఈ రాఖీ పండుగ కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే కాదని సోదర సోదరి భావంతో కలిసి మెలిసి వున్న కుటుంబాలకు , బంధుమిత్రులకు , ఆత్మీయులకు ఎవరికైనా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపవచ్చని అన్నారు . సోదర భావాన్ని పెంచే శక్తి కలిగి ఉన్న ఏకైక పెద్ద పండుగ రాఖీ పౌర్ణమి అని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ కొమరిశెట్టి ఐలయ్య , ఉపాధ్యాయులు విష్ణు , యాసిన్ , సుధాకర్ , లలిత , సంతోష , మహేశ్వరి , సంధ్య , మాధవి , రేణుక , లక్ష్మి , లావణ్య , స్వాతి , రోజా , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం పరిహారాన్ని చెల్లించాలి

- సిపిఎం డిమాండ్

**వలిగొండ; ఆగస్టు 27 ( వార్తా వేదిక సూర్య ):** బునాది గాని కాలువ విస్తరణలో రెండో విడత భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం పరిహారాన్ని చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి లు డిమాండ్ చేశారు. గురువారం రోజున పులిగిల్ల గ్రామంలో బునాది గాని కాలువను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందుతుందనే లక్ష్యంతో బునాది గాని కాలువను 2004లో ప్రారంభించినప్పుడు రైతులు తమ భూములు కోల్పోతున్న ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ పరిహారం తీసుకొని తమకు సాగునీరు అందుతుందని అనుకున్న నేటికీ 22 సంవత్సరాలు గడుస్తున్న ఈ కాల్వ ద్వారా రైతులు కనీసం ఒక పంటను కూడా పండించలేకపోయారని అప్పటినుండి ఇప్పటివరకు 5 మంది ఎమ్మెల్యేలు నాలుగు ప్రభుత్వాలు మారిన కాలువకు అతిగతి లేకపోయిందన్నారు మరోవైపు ఇటీవల కాలంలో అనేక సిపిఎం రైతాంగ ఉద్యమాల కారణంగా 265 కోట్లు నిధులు మంజూరైనప్పటికీ వాటిని విడుదల చేయడంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి పరిహారాన్ని అందించడంలో పనులు చేస్తున్న



కాంట్రాక్టర్ లకు సరైన సమయంలో నిధులు అందకపోవడంతో 98 కిలోమీటర్లు కొనసాగాల్సిన కాలువ పనులు 25 కిలోమీటర్లు కొనసాగి మధ్యంతరంగా ఆగిపోయిన పరిస్థితులు ఉన్నాయన్నారు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 29,30,31 తేదీల్లో నిధుల విడుదలకై పాదయాత్ర, ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే త్వరితగతిన నిధులు విడుదల చేయాలని భూములు కోల్పోతున్న రెండో విడత బాధితులకు బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు,నాయకులు దొడ్డి బిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి,వేముల ముత్తయ్య, వేముల అమరేందర్, రైతులు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**భువనగిరి టౌన్ ఆగస్టు 27, వార్త వేదిక సూర్య :** ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన కార్మికులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రతినిధుల సభ ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శులు బి. వెంకటేశం, పల్లా దేవేందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా బోలగాని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇమ్రాన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిల్లి శంకర్, గనబోయిన వెంకటేష్, బీరకాయల మల్లేష్, సహాయ కార్యదర్శులుగా పల్లె శ్రీనివాస్, ముంతాజ్ బేగం, దుబ్బాక సంజీవ, కోశాధికారిగా సామల శోభన్ బాబు ఎన్నికయ్యారు. వీరితో పాటు 42 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహాసభలో పలు తీర్మానాలు

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని మహాసభలో తీర్మానించారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, స్కీం వర్కర్ల వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారుకనీస వేతన చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆటో, హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మహాసభలో తీర్మానాలు ఆమోదించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 100 || శుక్రవారం ఆగస్టు, 28, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు
- నాంచారిపేటలో 11 సీసీ కెమెరాల ప్రారంభం
- ఎస్సై కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**మోటకొండూరు, ఆగస్టు 27(వార్త వేధిక సూర్య):-** నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషి స్తాయని డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు అన్నారు. మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన 11 సీసీటీవీ కెమెరాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ఎస్ఐ కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, వీటి ద్వారా నిఘా సులభతరం అవుతుందని తెలిపారు. దొంగ తనాలు, అవాంఛనీయ ఘటనలు జరగ కుండా నిరోధించవచ్చని, ఏదైనా నేరం జరిగినా నిం దితులను సులభంగా పట్టుకోవచ్చని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వీధు ల్లో కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కుమార స్వామి యాదవ్, గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకటరామిరెడ్డి , పోలీసు సిబ్బంది, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవం

- దేవాలయ అధ్యక్షులు గుర్రం నరసింహా




**చౌటుప్పల్ ఆగస్టు 27 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ లో ప్రతిష్ఠించిన శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రోజున ఉదయం శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి అమ్మవారికి మహిళలు బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి రామాలయం పురవీధుల గుండా వెళ్లి శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం చౌటుప్పల కర్చీరు వద్ద శ్రీ శ్రీ మద్దెలమ్మ మాత నాట్య కళామండలి వారి సౌజన్యంతో సారంగధర యక్షగానం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, బడుగు జయప్రకాష్, గోశిక అంజయ్య, వనం రాజు, చిక్క నరహరి, గోశిక కరుణాకర్, పెద్ది కృష్ణ, కందగట్ల ఆనంద్, పిల్లలమర్రి యాదగిరి, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, గోశిక పాండు, శాంతి శ్రీ, కోడి వనిత, బడుగు పావని, గడ్డం పద్మశ్రీ, గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక రవి, గజం బృహ మహర్షి, కోడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ, ఆగస్టు 27 ( వార్తావేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ని అరూరు గ్రామానికి చెందిన రవ్వ సత్యం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆరూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పాల సంఘం మాజీ డైరెక్టర్ బుర్ర శ్రీశైలం 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆర్చి ప్రారంభోత్సవం




**చౌటుప్పల్ ఆగస్టు 27 (వార్తా వేదిక సూర్య ) :** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో కీర్తిశేషులు మాజీ చౌటుప్పల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గోపగోని సుజాత జ్ఞాపకార్థం వారి భర్త మాజీ చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆర్చి ని గురువారం తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్చిప్రారంభోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చౌటుప్పల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా తన సతీమణి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నా సతీమణి జ్ఞాపకార్థంగా అమ్మవారికి ఆర్చి నిర్మించడం జరిగిందని అన్నారు.తన తండ్రి గొప గోని బుచ్చయ్య జ్ఞాపకార్థం బంగారిగడ్డ స్మశాన వాటికలో పట్టణంలో ఇల్లు లేని వారికి దినాల వరకు నివాసం ఉండే విధంగా రెండు గదులు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యవర్గం, చౌటుప్పల్ పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ :ఆగస్టు 27 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా వలిగొండకు చెందిన బత్తిని సహదేవ్ గౌడ్ ఉపాధ్యక్షులుగా శనిగారపు పాండు, గంధ మల్ల నరసింహ, ప్రధాన కార్యదర్శిగా మామిడి సత్తిరెడ్డి, దండెం సరిత, గంగాపురం సాయిబాబా, సూదిని రాజశేఖర్ రెడ్డి, అదేవిధంగా కార్యదర్శులుగా బుగ్గ వెంకటేశం ,గంగాపురం సంధ్యారాణి, కసర బోయిన నరసింహ, బండారి అనిత, కల్లెం బాల శంకర్ గౌడ్, రేకల బాలరాజ్ గౌడ్ ప్రకటించగా ఎక్స్ క్యూట్ మెంబర్లుగా ఏర్పుల యాదయ్య ,ఎమ్మె నవ్య ,ఎడవెల్లి మల్లేశం, జక్కల శోభ రాణి, దండ మల్లికార్జున్ ,మాదాసు రాణి, కేసరి మహేందర్ రెడ్డి ,కందుల నరేష్ ,కల్లెం రాములు ను ప్రకటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని పేదలకు అందుతున్న ప్రతి పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సహదేవుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవివలిగొండ ముద్దాపురం గ్రామాల సర్పంచులు కుంభం వెంకట్ పాపిరెడ్డి సామ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని లింగయ్య గంగాపురం సతీష్ రైతు సంఘం నాయకులు నరేందర్ రెడ్డిగౌడుగూడూరు శ్రీధర్ రెడ్డి కాసుల గుండు దానయ్య గౌడువెంకన్న గౌడ్ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ రాధారపు రమేష్ ఎమ్మె లింగస్వామి ఉలిపే మల్లేశంతదితరులు పాల్గొన్నారు.

# సర్ సవరణపై గ్రామసభలు



**మోత్కూరు, ఆగస్టు 27 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం, పనకబండ గ్రామాలలో సర్ ప్రక్రియపై అవగాహన గ్రామసభలు ఆయా గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచులు గుండు యాదగిరి లోతుకుంట రేణుక మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ ఫామ్స్ స్వీకరించారని ఇందులో చిరునామా నమోదు తండ్రి పేరు పొరపాట్లు జరిగినట్లయితే ఫామ్ 6 ద్వారా సరిచేసుకోవచ్చని సూచించారు. ఇట్టి అవకాశాన్ని ఎన్నికల సంఘం అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాల ఉపసర్పంచులు ఇటికాల ఎల్లమ్మ, రాధారపు మల్లేశం, వార్డు సభ్యులు, బిఎల్ఓలు వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు. మున్సిపల్ లో......... మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై గురువారం వార్డు సభలు నిర్వహించారు ఈ సందర్భంగా 11,12 వార్డు కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న,మెంట రమణ నగేష్ లు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన సర్ ప్రక్రియలో ఓటర్ జాబితా ప్రచురిణించిన వాటిలో పేరు చిరునామా, ఇతర వివరాలు పరిశీలించుకోవాలని తప్పులుంటే సవరణ చేసుకోవాలని కోరారు. ఓటర్లకు నోటీస్ అందినంతమాత్రాన ఓటు హక్కు కోల్పోయినట్టు కాదని ఏదైనా సందేహాలు సమస్యలు ఉంటే అవసరమైన ఆధారాలతో సంబంధిత అధికారులు దృష్టికి గాని, తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ , మహమ్మద్ షాకిరిద్దీన్, బిఆర్ఎస్ నాయకులు మొరిగాల వెంకన్న, కూరెళ్ల రమేష్,మొరిగాల శ్రీను,ఉప్పల రమేష్ , బిజెపి నాయకులు అన్నెపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో వార్డు సభ నిర్వహణ



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 27 వార్త వేదిక సూర్య :** భువనగిరి: పట్టణంలోని 22వ వార్డు కార్యాలయంలో వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆధ్వర్యంలో వార్డు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఈ సభను నిర్వహించినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలు తప్పుగా నమోదైన వారికి నోటీసులు అందజేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డును సమర్పించినట్లయితే తప్పుగా ఉన్న వివరాలను సరిచేయడం జరుగుతుందని కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ తెలిపారు. వార్డు ప్రజలకు ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని సూచించారు. అలాగే స్థానిక శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి ఏజెంట్ చల్ల కిషోర్, పర్యవేక్షకురాలు నవనీత, బూత్ స్థాయి అధికారులు భారతి, అనురాధతో పాటు స్థానికులు మాధవ్, మనీష్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటు హక్కును కాపాడాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 26 వార్త వేదిక సూర్య :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై భువనగిరి పట్టణంలో బీ ఎల్ ఎ లు, బీ ఎల్ ఓ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్‌లో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా బిఎల్ఎ లు బి ఎల్ ఓ లు, లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణ, చిరునామా మార్పులు తదితర ప్రక్రియల్లో ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదలకు ముందే ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా లోపాలు గుర్తిస్తే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అబ్జర్వర్ ఈవీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవెస్ చిస్తి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎమ్మార్వో జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, వార్డు కౌన్సిలర్ గుర్రాల సంతోష శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీ ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## త్రినేటి హైస్కూల్లో ఘనంగా రాఖీ వేడుకలు



**చౌటుప్పల్ ఆగస్టు 27 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్లో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా స్కూల్లో విద్యార్థులు రాఖీ పౌర్ణమి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీ కట్టి తమ సోదర భావం తెలిపారని అన్నారు అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటి ఆడపడుచు తమ ఇంటి సోదరులకు రాఖీ కట్టి తమ సోదర భావం తెలుపుతారని అలాగే సమాజంలోని ఆడపడుచులందరూ తమ తమ సోదరులకు రాగి కట్టి తమ ప్రేమా అభిమానము చూపుతారని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేవీపీ కృష్ణారావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బంగారుగడ్డ ఏరియా మహిళా ఫెడరేషన్ కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్,ఆగస్టు 27 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బంగారు గడ్డ ఏరియా మహిళా సంఘాల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. నూతన కమిటీని ఎందుకున్నారు. అధ్యక్షురాలిగా పందిరి పారిజాత, ఉపాధ్యక్షురాలుగా రఫీ ఆ సుల్తానా, కార్యదర్శిగా బి. గాయత్రి, సహాయ కార్యదర్శిగా ఏ. ప్రసన్న, కోశాధికారిగా బి విజయలక్ష్మి ఎన్నికయ్యారు. రిసోర్స్ పర్సన్ ( ఆర్ పి )గా ఉడుగు రాజేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి మెప్మా జిల్లా మేనేజర్ రమేష్, సూపరింటెంట్ సత్యనారాయణ, పురపాలిక మెప్మా ఇన్చార్జి అంజయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ఆర్పి రాజేశ్వరికి ఎన్నిక పత్రాన్ని వారు అందజేశారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**